# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

నల్లమోడాలు చుక్కలాకాశాన్ని కమ్ముకున్నేయి.

ఆకాశం గుడ్లురిమింది. తళతళా మెరుపులు మెరిసినాయి.

చిలకముక్కు దీపం భయపడిపొయ్యి పెద్దింటి దీపాన్ని కావిలించుకునింది.

''ఏం మెరుపులమ్మా! కండ్లు తూట్లు పడేట్టు వుండాయి. ఏం ఉరుములమ్మా! ఆకాశం తునిగి నెత్తిన పన్నెట్టు'' అని కండ్లు మూసుకునింది.

''మెరుపు మెరవకుండా వుంటుందా? ఉరుము ఉరమకుండా వుంటుందా?'' అనింది పెద్దింటి దీపం.

## మేడిపట్టిన చేతులు

''ఉరుములంటే నాకు సచ్చేంత భయం'' అనింది చిలకముక్కు దీపం.

''కండ్లు తెరిసి ఆ మెరుపును చూడు. నీ కండ్లల్లో ఎన్ని ఆశల్ని మెరిపిస్తుందో. ఉరుముతుందేగాని ఆకాశం ఎంత దయగలది అనుకున్నావు? అంతలోనే జల్లున వానై కురుస్తుంది'' అనింది పెద్దింటి దీపం.

ఆ మాటతో కండ్లు తెరిసి చూసింది.

తళతళమని మెరుపు మెరిసి చిలకముక్కు దీపం కండ్లల్లో వొదిగిపోయింది.




''చూసావా? భయపడితే ఉరిమింది. భయపెడితే నీ కండ్లల్లో వొదిగింది'' అనింది పెద్దింటి దీపం.

ఉరుములతో మెరుపులతో ఆకాశం ఉగ్రమొచ్చినట్టుండాది.

''గాలీవాన వస్తే పెద్దపెద్ద నరమానులే వేళ్ళతో సహా పెళ్ళగించుకోని కూలిపోతాయి. కాని గడ్డిపోచ గుండె నిబ్బరంతో తలెత్తుకోని నిలబడుతుంది. బంగారాన్ని పట్టుకుంటే మన్నయిపొయ్యేది. గుండె నిబ్బరంతో ఆ మన్నులోనే బతుకుని పండించుకున్న రైతు కత చెప్తాను మీకు. వింటారా?'' అని అడిగింది పెద్దింటి దీపం.

''జరిగిన కతైతే అందరూ చెప్తారు. రేపు ఏం జరగబోతుందో కవిగట్టి కత చెప్పగలవా?'' అని అడిగింది నగిరింటి దీపం.

ఆ మాటకి కొంచేపు ఆలోచనలో పడింది పెద్దింటి దీపం.

''ఈ నగిరింటిది నన్ను భలే ఇరకాటంలో పెట్టిందే! జరగబోయేదాన్ని కవిగట్టి కత చెప్తే బెమ్మంగారు కాలజ్ఞానం చెప్పినట్టు చెప్పాలి'' అని చక్కాలు ముక్కాలు ఏసుకుని కండ్లు మూసుకునింది.

దీపాలు మొగాలు చూసుకొన్నేయి.

కండ్లు తెరిసి అనింది గదా!

''రాబోయే కాలంలో ఏడేళ్ళు కరువు పెట్టబోతావుండాది. ఆ కరువులో జరిగిన కతని చెప్తాను మీకు'' అని కతనెత్తుకునింది పెద్దింటి దీపం.

* * *

ఏడేళ్ళు కరువు పెట్టింది.

కరువులో బీదాబిక్కేగాదు సన్నాబన్నా రైతులు గూడా ఉత్తర చూసి గంపని నెత్తికెత్తుకున్నేరు. ఊళ్ళకి ఊళ్ళు ఖాళీ అయిపొయినాయి. కాటికి కాళ్ళు సాపుకోనుండే ముసలోళ్ళు మాత్తరమే మిగిలినారు.



## అదే 'సేన్'సేషన్...

మూన్‌మూన్‌సేన్ గుర్తుందికదా? ఎనభైల్లో ఓ పెద్ద సంచలనం. బికినీల్లో ఎన్నిరకాల డిజైన్లున్నాయో అవన్నీ ఆరోజుల్లో మూన్‌మూన్ వంటిమీద వేలాడేవి. చాలామంది కాలేజీ కుర్రాళ్లంతా అప్పుడు తమ గది గోడలకు ఆ పిల్ల బ్లోఅప్‌లు అంటించుకుని శూన్యంలోకి చూస్తూ భారంగా శ్వాసించేవారు. పినప్‌గర్ల్ అన్న పదానికి ఆనాడు మూన్‌మూన్ నిజంగా మూనే. దిక్కుమాలిన కాలచక్రం గిర్రున తిరిగింది, పనీ పంగూలేనట్టు... ఆవిడిప్పుడు పెద్దదయిపోయింది. పెద్దపెద్ద జరీ అంచులున్న కంజీవరం చీరెలు కట్టుకుని నిండుగా కొంగు కప్పుకుని అంతకన్నా పెద్దపెద్ద విషయాల గురించి గంభీరంగా ప్రసంగిచ్చేస్తోంది. ఆవిడ తరంవారంతా ఇప్పుడు నిర్లిప్తంగా నవ్వుకుంటున్నారు. పులికడుపున పిల్లెందుకు పుడుతుంది? మూన్‌మూన్ కూతురు రియా అక్షరాలా అమ్మకు తగిన కూతురు. ఆ పిల్ల మాటలు చూడండి... ఈ కుర్రాళ్లంతా ఒకటే.తాను. పగలంతా తెగ వలపు వలికించేస్తారు. తీరా చీకటి పడేసరికి అంతా ఒకటే రంగులోకి వచ్చేస్తారు. తేడా ఏమీ కనిపించదు. విసుగేసి ఈమధ్య మగ స్నేహాలు మానేశాను బాబూ..: నిజం, భూమి గుండ్రంగానే వుండును.

ఆ కరువులో గోపినోళ్ళ కుటుంబం గూడా పీలేరుకి వలసపొయింది.

ఆపొద్దు చూడాలి ఇంట్లో ఒగటే ఏడుపులు.

పిలకాయలేమో చిన్నవ్వని కావిలించుకోని ఏడవడం. చిన్నవ్వేమో పిలకాయల్ని పట్టుకోని ఏడవడం.

గొర్రెల తాతైతే బీడీగూడా తాక్కుండా దిగులుగా మంచంమింద కూర్చున్నాడు.

''పిల్లల కోడి మాదిరి రెక్కలకింద అదుముకోని సాక్కున్నేను. పిల్లోల్లను వొదిలి రేపట్నుంచి ఎట్లా బతికేది?'' అని శోకాలు తీసింది చిన్నవ్వ.

''ఈడుండి మన్ను తిని బతకాల్సిందే! పీలేరుకి పోతే కూలీనాలైనా చేసుకోని బతకొచ్చు'' అన్నేడు పెదబ్బ వాళ్ళ నాయన.

''అంతేనంటావా?'' అన్నేడు దిగులుగా గొర్రెల తాత.

''అంతే కాక పోతే మమ్మల్ని ఇక్కన్నే వుండి చావమంటావా? నీ కొడుకుని కట్టుకున్నందుకు ఇరవై ఏళ్ళపాటూ ఈ అడవిలో, ఈ మట్టి కొంపల్లో బతికినాను. నా బిడ్డలకి ఆ గతి పట్టనక్కరలేదు. వాళ్ళన్నా మంచి చదువులు చదువుకోని ఉద్దోగాల్లో చేరితే ఈ మన్ను పిసుక్కునే ఖర్మ తప్పుతుంది'' అనింది కోపంగా పెదబ్బ వాళ్ళమ్మ.

ఆ మాటకి గొర్రెలతాత కండ్లల్లో నీళ్ళు తిరిగినాయి.

''మేమేమన్నా కాటికి పోతా వుండామా! పీనిగినెత్తినట్టు ఏందా శోకాలు? ఊళ్ళోకి బస్సు పొయింది. తిరుక్కోని వచ్చేస్తుంది. లెయ్యిండి లెయ్యిండి'' అని పిలకాయల్ని కసురుకునింది పెదబ్బవాళ్ళమ్మ.

పిల్లోల్లు మొగాలు కడుక్కోని పయనమైనారు.

అప్పుచేసి కొంత, పెదబ్బ వాళ్ళమ్మ నగలు అమ్మి కొంత పిలకాయల చదువులకోసమని పీలేరులో వుండేదానికి బండలమిద్దె కొన్నేరు. పాలు అమ్ముకునేదానికి రెండు ఎనుముల్ని పట్టినారు. అవిగూడా అప్పుచేసి.

పెదబ్బ కాలేజీలో చేరినాడు.

కొత్తకొత్త సావాసాలు, సినిమాలు, షికార్లు భలే కుశాలగా వుండాది.

ఆడ పిలకాయలతో పూలతోట మాదిరి కాలేజీ పలవరిస్తా వున్నింది. అబ్బబ్బా... ఒగ పువ్వుగాదు! ఒగ వన్నెగాదు! ఒగ పరిమళం గాదు! ఆ పూలవాసనకి పెదబ్బ ఉక్కిరిబిక్కిరైపోతా వుండాడు.

* * *

పెదబ్బవాళ్ళ నాయన పేరు అనుమంతునాయుడు.

వాళ్ళమ్మ పేరు కల్లేణమ్మ.

ఇద్దర్నీ దేవుడు భలే జతేసినాడు. ఎప్పుడు పడితే అప్పుడు చీటికీమాటికీ కొట్లాడుకుంటా వుంటారా! కొన్ని విషయాల్లో మాత్తరం పాలూ నీళ్ళూ మాదిరి కలిసిపోతా వుంటారు.

ముఖ్యంగా అప్పు చెయ్యటంలో, ఒగరికి సహాయపడటంలో, ఒగరికి అన్నం పెట్టడంలో కండల్ని కోసైనా దానం చేసేస్తారు.

బీదాసాదా వచ్చి,

''మా బిడ్డకి పెళ్ళి చేస్తావుండామమ్మా!'' అని తాంబూలం పెడితే, తాళిబొట్టు చేయించి పట్టుకోకా, రైకా సాంగెం పెట్టి పంపించేది కల్లేణమ్మ.

ఫీజులు కట్టే సగితి లేక గొడ్లను కాసేదానికి పోతా వుంటే, ఫీజులు కట్టి, పుస్తకాలు తీసిచ్చి పిలకాయల్ని ఇస్కూలుకి పంపించేవాడు.

పూచీకత్తుగా వుండి ఎంతమందికి అప్పులు తీసిచ్చినాడో! కరువుకాలంలో అప్పులు కట్టలేక చేతులెత్తేస్తే పరమట చేను అమ్మేసి అప్పులు తీర్చిన ఘనుడు అనుమంతునాయుడు.

పాలయాపరమంటే అంతా మోసంగదా!

ఎనిమిది లీటర్లు పాలు పిండితే సుక్క నీళ్ల కలపకుండా పిండిన పాలు పిండినట్టే హోటలుకి పోసేసేవాళ్ళు. రెండు లీటర్లు నీళ్ళు పోసి పదిచేసి అమ్మేయుగితి తెలీదు.

తెలిసినా అట్లా చేస్తే పాపంగదా! అనుకునే

రకాలు.

పెదబ్బకి ఇది నచ్చేది గాదు.

తిరమలకొండ మింద కొన్నాళ్ళు వుండి సదువుకోని వచ్చినాడు. వాళ్ళ అంగిడితాత దెగ్గిర యాపారంలోని కిటుకులన్నీ తెలుసుకున్నాడు గదా! పెదబ్బ ఏం చేసినాడంటే?

అనుమంతునాయుడు ఎనిమిది లీటర్లు పాలు పిండిస్తే బోరింగ్ కాడికి పొయ్యి రెండు లీటర్లు కలిపేసి పది లీటర్ల పాలు చేసి హోటలుకి పోసేవాడు. నెల తిరిగినప్పుడు ఎనిమిది లీటర్ల లెక్కన పాల డబ్బు ఇంట్లో ఇచ్చేసి, మిగతా డబ్బు ఎగనూకేసి జల్సాగా సినిమాలకీ, షికార్లకీ ఖర్చుపెట్టుకునేవాడు.

తిరపతిలో నాగార్జున సినిమా రిలీజైతే మొదటి ఆటకి మొదటి టిక్కెట్టు తెగాల్సిందే!

చాటుమాటుగా సిగరెట్లు కాల్చేవాడు. రెడ్డిశేఖర్ అనే సావాసకోపుతో కలిసి వెంకటేశ్వరా డీలక్స్ కొటాయికి ఎదురుగా వుండే బాలాజీ వైన్స్‌లో ముక్కలదాకా తాగేసి, జోతి హోటల్లో చికెన్ పలావ్ తిని ఇంటికొస్తే వాసనొస్తుందని సెకండ్ షో సినిమాకి పొయ్యి వచ్చేవాడు.

ఒగరోజు అనుమంతునాయుడి కంట్లో పడిపాయినాడు.

''లమిడీకొడకా! ఇన్ని పొరంబోకు ఆటలు ఆడే దానికి నీకు డబ్బులు ఎక్కనుంచి వస్తావుండాయి వాయ్!'' అని పట్టుకోని దుమ్ము రేపేసినాడు.

పెదబ్బ అసలు విషయం చెప్పినాడు.

''తప్పుడు పనులు చేస్తావుండేది గాకుండా తప్పుడు దోవల్లో డబ్బు సంపాయించేదానికి గూడా మరిగినావా?'' అన్నేడు జుట్టు పట్టుకోని గుంజి.

జుట్టు వొదిలించుకోని,

''పాలల్లో నీళ్ళు కలిపితే తప్పేముండాది? మీరు తప్పనిచ్చి ప్రపంచం మింద పాలమ్మే ప్రతినా కొడుకు నీళ్ళు కలిపే ఇస్తాడు'' అన్నేడు కండ్లనిండా నీళ్ళు నింపుకోని.

ఎదరొమ్ముమింద తన్నినట్టు అనిపించింది అనుమంతునాయుడికి.

''మేము పల్లెకొంపల్లో పుట్టి పెరిగినాం నాయనా! అన్ని తెలివితేటలు మాకు యాడుండాయి. నువ్వంటే తిరమలకొండ మింద చదివేసి వచ్చినావు. నీ దెగ్గిర మేము నేర్చుకుంటాములే'' అనేసి ఆన్నుంచి యలబారిపాయినాడు.

ఆపొద్దునుంచి అనుమంతునాయుడే పొయ్యి హోటల్లో పాలుపోసి వచ్చేవాడు.

మిట్టమింద వుండే సాయిబుల హోటల్లో పాలుపోసి, ఆ సాయిబు దగ్గర్నే చీటీలు ఏసినారు. ఇంగ రేపోమాపో చీటిఎత్తి ఇంటిమింద చేసిన అప్పు తీర్చుకుందామనుకున్నేడు.

ఇంతలో,

ఒగరోజు రాత్తిరికి రాత్తిరే అందర్ని ముంచేసి చీటీ డబ్బులెత్తుకోని, పెళ్ళాం పిల్లలతో సహా ఇంట్లో దీపాలార్పకుండానే డేరా ఎత్తేసాడు ఆ సాయిబు.

చీటీలు కట్టినోళ్ళు లబలబా నోరు కొట్టుకున్నేరు.

కల్లేణమ్మ అయితే దిగులుపడిపాయింది.

''ఎందుకే దిగులుపడతావు? మనం కష్టం చేసిన డబ్బేగదా పాయింది. పోతేపోనీ మన రెక్కల కష్టాన్నెవుడూ దోచుకుపోలేడు గదా! బంగారట్లా బతుకు బతకొచ్చు. దిగులుపడి కుర్చుంటే పాయిన డబ్బు వస్తిందా?'' అన్నేడు ధైర్నం మాటలు చెప్పతా అనుమంతునాయుడు.

కురమ రోగమొచ్చి ఒగ ఎనుము సచ్చిపాయింది. ఇంగొక ఎనుము పాలు ఇవ్వకుండా ఎగర తన్నేస్తే అయినకాడికి అద్దు మానంగా అమ్మేసినారు.

అట్లా పాలయాపారం నీరుగారిపాయింది.

* * *

''ఏమ్మే... ఇప్పుడు ఏం చేద్దాం!'' అన్నేడు అనుమంతునాయుడు.

''నువ్వు ఇంకొంచెం అప్పు చెయ్యి. నేను నా చేతికి పనిచెప్తాను'' అనింది కల్లేణమ్మ.

''నన్ను చూస్తే నీకు ఎగతాళిగా వుండాదా?'' అన్నేడు.

''నీ బుర్రలో మట్టి వుండాదా ఏమి? నా చేత్తో కూర చెయ్యకపోతే నీకు ముద్ద దిగదే! నీకు ఎంతకీ లైటు ఎలగదా?'' అనింది.

అర్థంగాక బుర్ర గోక్కున్నేడు అనుమంతునాయుడు.

''అయ్యోరాత... ఎట్టమ్మా ఈ మొగుడితో నేను యాగతా వుండాను. హోటలు పెడదామే ఈతమొద్దా'' అనింది కల్లేణమ్మ.

ఇంకొంత అప్పుచేసి గర్నమెంటు ఆసుపత్రి ముందు హోటలు పెట్టినారు. హోటలంటే రాజభవనమేమి గాదు. చిన్న గుడిసె హోటలు.

కల్లేణమ్మ వంటలు చేసేది. కూరగాయలు తరిగేదానికి, బోకులు కడిగేదానికి సహాయంగా సక్కుపిన్నమ్మని తెచ్చుకునింది.

గల్లామింద అనుమంతునాయుడు కూర్చోని లెక్కలు చూసుకొనేవాడు. పైపనులకి ఒగ పిలగాడ్ని పెట్టుకున్నేరు. వాడు టీగూడా ఏసేవాడు. కాలేజీ నుంచి వస్తే పెదబ్బ గూడా సప్లయ్ చేసేవాడు. టీ ఏసేవాడు.

కల్లేణమ్మ చేతి మహత్తెమేమోగాని మూత తీస్తే గుప్పుమనే ఆవిరిలో ఇడ్లీలు పత్తిపూలమాదిరి ఇడిగుండేవి. ఇడ్లీ తుంచుకోని చెనిగింజల ఊరి



## తగునా ఇది తారా...

హాలీవుడ్ సెన్సేషన్ తారా రీడ్ గురించి చాలామంది కుర్రాళ్లు ఇప్పటికే ఒకటికి రెండు రీడింగులిచ్చేసి వుంటారు. ఆ తార ఈమధ్య వాళ్లందరి గుండెల్లో గునపాలు దిగేసింది. నెట్‌సర్ఫింగ్ చేసే చాలామంది ఫ్రెండ్‌షిప్ సైట్‌లు చూస్తూనే వుంటారు. అందులో మర్యాదైనవి కొన్నయితే పచ్చిగా వుండేవి మరికొన్ని. రెండో కోవలో కనిపించే అసంఖ్యాక సైట్‌లలో ఈమధ్య చాలామంది ఒక ప్రకటన చూశారు. అందులో ఇలావుంది... డేటింగ్‌కు కుర్రాళ్లు కావాలి. చాలా సీరియస్ స్నేహం ఇది. చురుకైన భాగస్వాములకు ఆహ్వానం... అంతా ఇదేదో మామూలుగా వచ్చే ప్రకటన అనుకున్నారు. కానీ అది తారాజాలామని వాళ్లకు తెలిసేలోగానే నెట్‌లో తీసేశారు. చాలామంది కుర్రాళ్లిప్పుడు ట్యాంక్‌బండ్ మీద శాలువాలు కప్పుకుని "ఎవరో జ్వాలను రగిలించారు" అంటూ పాటలు పాడుకుంటోంది ఇందుకే...!!

మిండిలో అద్దుకోని నోట్లో పెట్టుకుంటే వెన్నపూస మాదిరి కరిగిపొయ్యేది.

సుయ్‌మని దోసె పోస్తే పున్నమి నాటి చెందమామ పెనుమిండ పొడిచేది. దోసె వెన్నెలంత మెత్తగా ఉండి, తుంచి నోట్లో పెట్టుకుంటే చింతనిప్పుల మిండ ఎర్రగా కాగిన పాలమిండ మీగడ తిన్నెట్టు వుండేది.

సాంబారులో తరిగిన ఎర్రగడ్డలు తేలుకోని వుంటే ఎంత చూడచక్కంగా వుంటుందో? ఎంతసేపైనా చూస్తా వుండిపోదామనిపిస్తింది. కొత్తిమిరి వాసనతో వీధివీధంతా సాంబారు పలవరించేది.

గుత్తొంకాయ కూర, కాకరకాయ వేపుడిని లొట్టలేస్తా తినాల్సిందే!

కల్లేణమ్మ తిరగమాతేస్తే పాషాణం గూడా అమృతమైపొయ్యేది.

పెదబ్బ గ్లాసు పైకెత్తి చిక్కని లిప్టన్ టీ కొట్టి మీగడేసి ఇస్తే, సొర్గం కుక్కపిల్ల మాదిరి తాగేవాళ్ళ కాళ్ళు నాకతా వుండేది.

ఈ రుచులు, ఈగమగమలు ఊరంతా పాకినాయి.

ఎక్కడి ఎక్కనుంచో వచ్చి పొట్లాలు కట్టించుకుని పొయ్యేవాళ్ళు.

యాపారం ఊపందుకునింది. నాలుగు రాళ్ళు మిగలతా వుండాయి.

చెరువు నిండినప్పుడు కప్పలు చేరినట్టు చుట్టాల తాకిడిగూడా ఎక్కువైపొయింది.

పీలేరుకి పనుండి వచ్చినోళ్ళు, రాత్తిరి బస్సు తప్పోతే పడుకునేదానికి వచ్చేవాళ్ళు, ముక్కెంగా ఆసుపత్రికి వచ్చే జనం ఎట్ల తిరిగి హోటల్లో చెయ్యి కడగాల్సిందే!

మాలమాదిగలు జొరమనీ, పడిశమనీ, తలనొప్పనీ ఆసుపత్రికి వస్తారు గదా! వాళ్ళని పిలిచి పెట్టే వాళ్ళు. 'మాపటేలకి యలబారిపోదాం' అని వచ్చినవాళ్ళు రెండు మూడు రోజులుండి రోగం కుదురుకున్నాక యలబారేవాళ్ళు.

పొయ్యేటప్పుడు వాళ్ళకి మందులు తీసిచ్చి, చార్జీలకు డబ్బులిచ్చి పంపించేవాళ్ళు.

ఎప్పుడైనా పెదబ్బ.

''మ్మోవ్... ఇది హోటలనుకున్నావా? మీ తిరమల కొండమింద ఉచిత భోజనం పెట్టే అన్నదాన సత్రమనుకున్నావా?'' అని అడిగితే,

''అట్లా అనగూడదు పెదబ్బా! వాళ్ళేమన్నా అదేపనిగా తిండికోసరమే వచ్చినారా? జబ్బుపడి గదా ఆసుపత్రికి వచ్చినారు. ఇప్పుడంటే మనం ఎనకాముందు ఆలోచిస్తా వుండాముగాని పెదబ్బా. మీలచ్చుమవ్వ వున్నేప్పుడు మన ఇంట్లో పొయ్యి ఎప్పుడూ ఎలగతానే వున్నింది. గోపినింటి గడప తొక్కినోడు చెయ్యి కడక్కుండా పొయ్యేదే లేదు. మాలమాదిగలు మనల్ని ఆశించి వస్తారు. వాళ్ళని ఒట్టి కడుపుతో పంపించగూడదు'' అని ఎంతో ఓపిగ్గా చెప్పింది కల్లేణమ్మ.

ఇట్లా జరగతా వున్నింది.

ఇంటిమింద తెచ్చిన అప్పు కొంచెం, కొంచెం తీర్చుకున్నేరు.

చెడిపొయినోళ్ళు బాగుపడిపోతా వుండారేనని



## కాంచన – కాంత

కళ్ళకు మనసుంటే, ఆ మనసుకు కూడా కళ్ళుంటే ఎటు చూసినా అందమే..!
న్యూయార్క్ అంటే చాలు, అందమైన అద్భుతమైన కళాఖండాలతో కూడిన కట్టడాలు కనిపిస్తాయి. బంగారంతో రూపొందించిన వనితా విగ్రహం...! జిలుగు వెలుగుల హస్తకళా నైపుణ్య నగిషీల కట్టడాలు కళ్ళముందు కదుల్తాయి అమెరికా పార్కుల్లో.

సేకరణ - పోడూరి ప్రభాకరదత్తు

చుట్టాలూ, పక్కాలూ కండ్లల్లో నిప్పులు పోసుకుంటా వున్నేరు.

ఇంతలో ఏమైందంటే,

నెత్తిన పిడుగు పన్నెట్టు రోడ్లు వెడల్పు చేసే వాళ్ళు జీపుల్లో దిగి కొలతలు కొలుసుకోని సక్కా యలబారిపొయినారు. వాళ్ళు కొలిచిపొయిన పది దినాలకి బుల్డోజరొచ్చి హోటల్ని పునాదులతో సహా పెళ్ళగించేసి నేలమట్టం చేసింది.

చెట్టు కొట్టేస్తే గూడు పొడైన గువ్వల మాదిరి మల్లా గోపినోళ్ళ కుటుంబం రోడ్డు మింద పడింది.

కోడిగుడ్లు పెట్టినట్టు అప్పులు వడ్డీలకు వడ్డీలను పెట్టుకుంటా పోతావుండాయి.

ఇట్లయితే నిండా మునిగిపోతామనేసి ఇల్లు అమ్మేసి అప్పులు తీర్చేసినారు. రెండు అంకణాల బండల మిద్దెని బాడుగకి తీసుకొన్నేరు.

అప్పులకిపోగా మిగిలిన డబ్బులతో సంతలో కూరగాయల యాపారం మొదలెట్టినాడు అనుమంతునాయుడు. లాసొచ్చింది. వీధివీధి తిరిగి కోడిగుడ్ల యాపారం చేసినాడు. దానిలోనా లాసే. ఇట్ల కాదని చెప్పి స్టోరు బియ్యం కొని సంతలో అమ్మినాడు. దానిలోనా లాసే.

బంగారాన్ని పట్టుకుంటే మట్టి అయిపొయ్యేది.

మేడిపట్టి కొండ్రేసిన చేతులకి యాపారం అచ్చిరాలేదు.

* * *

''ఏమే ... ఇప్పుడు ఏం చేద్దాం? తిరిగి ఊరికి యలబారిపోదామా?'' అని దిగులుపడిపొయింది కల్లేణమ్మ.

''తిరిగి పోతే మన్ను బొక్కలాడాల్సిందే! లేదా బిడ్డలకి ఇంత ఇసమిచ్చి, మనమూ ఇంత తాగి పాణాలు తీసుకోవాల్సిందే! నా రెక్కల కష్టముండాది. నేనుండాను. రేపట్నుంచి బేల్దారి పనికి పోతాను'' అన్నేడు ఏమాత్తరం బాధపడకుండా అనుమంతునాయుడు.

ఒగరోజు,

మంచి ఎండలో నిచ్చెనెక్కి ఇటుకలు మోస్తా వున్నేడు. గుడ్డలు మాసిపొయినాయి. గడ్డం పెరిగిపొయింది. బిచ్చిగాడు మాదిరి వున్నేడు.

పీలేరుకి పనుండి వచ్చిన మాదిగి కొండన్న చూసి, ''ధర్మరాజు లాంటి అనుమంతునాయుడికి ఎంత కష్టమొచ్చిందని'' కళ్లనీళ్ళు పెట్టుకున్నేడు.

''ఎందుకు కొండన్నా ఏడస్తావు? కష్టాలు మనుషులకి కాకుండా మానులకీ, మాకులకీ వస్తాయా? కష్టాలు వచ్చినప్పుడే గుండె నిబ్బరంతో వుండాలి. ఆ చెరుకూరి ఎంగట్రెడ్డి చూడు. ఇసం తీసుకోని సచ్చే! పెళ్ళాం బిడ్డలు ఇంట్లో నుంచి ఈదిలో పడినారు. సచ్చి ఏం సాధిచ్చినాడు? పాండవులంతటి వాళ్ళకే తప్పలేదు వనవాసం. మనమెంత? నాయుడూ, రెడ్డీ అని పెగ్గిపడితే జరగదు. ఈ చేతులతో అడక్కొచ్చయినా నా బిడ్డల్ని సాక్కుంటాను' అన్నేడు రోషంగా అనుమంతునాయుడు.

''ఇంటికాడికిపొయ్యి అమ్మణ్ణినీ, పిల్లోల్లని చూసేసిపోతాను'' అన్నేడు మాదిగి కొండన్న.

''పోగాని... అడిగి సంగటి పెట్టించుకోని తినేసిపో! ముందుగానే కడుపాత్తరం నీకు'' అని చెప్పి ఇటుకల గోలెం నెత్తిన పెట్టుకోని నిచ్చెనెక్కినాడు అనుమంతునాయుడు.

కొండన్న నేరుగా ఇంటికొచ్చినాడు. కల్లేణమ్మని, పిల్లోల్లని పలకరించినాడు.

కల్లేణమ్మ చెంబు పైకెత్తి దోసిట్లో నీళ్ళు పోస్తే తాగినాడు.

తాళవారంలో సన్నజాజుల చెట్టుకింద నీడన కుర్చొన్నాడు.

లోపలికి పొయిన మనిషి ఎంతసేపటికి బయటికి రానేలేదు. ఏవో పనులు చేసుకుంటా ఇంట్లోనే వుండిపొయింది కల్లేణమ్మ!

పిలకాయలు చూసి చూడనట్టుగా వున్నేరు.

సంగటి పెడుతుందని మాదిగ కొండన్న ఆశిగా ఎదురుచూస్తానే వున్నేడు.

సంగటేల గూడా దాటిపొయింది.

చూసిచూసి ఆకలిగూడా సచ్చిపొయింది. ఏమనుకున్నాడో ఏమో! ''వస్తాను అమ్మణ్ణీ'' అని చెప్పేసి సక్కా యలబారిపొయినాడు.

ఆపొద్దు ఇంట్లో బియ్యం లేవు. పిలకాయలు గూడా పస్తులున్నేరు.

కొండన్న అట్లపోతానే కొంగుని మొగానేసుకుని వలవలా ఏడ్చింది కల్లేణమ్మ.

బిడ్డలు పస్తులుండారనిగాదు! ఆకలితో గడప తొక్కిన మనిషికి అన్నం పెట్టలేకపోతినే అని.